ప్రజాశక్తి

మంగళవారం 6 ఆగస్టు 2024

5

పార్వతీపురం మన్యం





ముఖ్యమంత్రి సోమవారం నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు బిఆర్ అంబేద్కర్, ఎ.శ్యామ్‌ప్రసాద్

గిరిజన పాఠశాలల్లో తాగునీరు కరువు

- పనిచేయని ఆర్‌ఓ ప్లాంట్లు
- మరమ్మతులకు నోచుకోని వైనం
- కాలేజీ హాస్టళ్లలో ప్లాంట్లు నిల్

ప్రజాశక్తి - సాలూరు

పార్వతీపురం మన్యంజిల్లా లో గల పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు రక్షిత మంచినీటి సరఫరా కరువైంది. విద్యార్థులకు రక్షితమంచినీరందించాలన్న ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు గత కొంతకాలంగా పని చేయడం లేదు. గిరిజన విద్యార్థులకు రక్షిత తాగునీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో ఐటిడిఎ పిఒ లక్ష్మీశా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టరుకు అప్పగించారు. కాంట్రాక్టు కాల పరిమితి ముగియడంతో దాదాపు 90శాతం ఆర్వో ప్లాంట్లు పని చేయడం లేదు. కొంతమంది హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక దృష్టి సారించి సొంత ఖర్చులతో వాటిని మరమ్మతు చేయిస్తున్నారు. ఐటిడిఎ నుంచి మరమ్మతు పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడంతో చాలా ఆశ్రమ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు పడకేశాయి. మండలంలోని అంటివలస, మామిడిపల్లి, మావుడి, తోణాం, కురుకుట్టి, కొత్తవలస తదితర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు పని చేయడం లేదని తెలుస్తోంది. ఇదే పరిస్థితి దాదాపు అన్ని ఆశ్రమ పాఠశాలల్లోనూ నెలకొంది. వర్షాలు ఎక్కువ గా పడుతున్న కారణంగా తాగునీటి వల్ల కూడా మలేరియా, వైరల్ జ్వరాలు విజృంభించే అవకాశం ఉంది. ఇప్పటికే మన్యం జిల్లాలో గల ఆశ్రమ పాఠశాలల్లో మలేరియా జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులు ఉన్నారు. ఆర్వో ప్లాంట్లు పని చేయని హాస్టళ్లలో విద్యార్థులకు తాగునీటిని వేడి చేసిన తర్వాత పంపిణీ చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభించే సమయానికి ఆర్వో ప్లాంట్లు పని చేసేలా చూడాల్సిన అవసరం వున్నప్పటికీ ఐటిడిఎలో నిధుల కొరతతో అవి మూలన పడి వున్నాయి.



తోణాంలో నిరుపయోగంగా ఉన్న ఆర్‌ఓ ప్లాంట్

కాలేజీ హాస్టళ్లలో ప్లాంట్లు లేవు

గిరిజన సంక్షేమ కళాశాల హాస్టళ్లలోనూ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయలేదు. గతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐటిడిఎ అధికారులు కళాశాల హాస్టళ్లను విస్మరించారు. దీంతో ఈ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు రక్షిత మంచినీటి సరఫరా జరగడం లేదు. వర్షాకాలంలో ఈ హాస్టళ్లలో వున్న విద్యార్థులు కూడా వైరల్, మలేరియా జ్వరాల బారిన పడుతున్నారు.

రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలి

కలెక్టరేట్ వద్ద స్కీమ్‌వర్కర్లు ధర్నా

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

చిన్నపాటి ఉద్యోగులైన స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వి.ఇందిర, వై.మన్మధరావు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లతో కలిసి సోమవారం స్థానిక సుందరయ్య భవనం నుండి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఆర్‌ఒ కేశవ నాయుడుకు వినతిని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో వందలాది మంది స్కీమ్ వర్కర్లు, చిరుఉద్యోగులు చాలీ చాలని జీతాలతో బతుకుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీరి సమస్యలు పరిష్కారమవుతాయని, ఉద్యోగ భద్రత ఉంటుందని ఆశపడ్డారని, కానీ వీరిపై రాజకీయ వేధింపులు, తొలగింపులు జరుగుతున్నాయి కావున వీరిపై వేధింపులు, తొలగింపులు ఆపాలని కోరారు. ఇటీవల జియ్యమ్మవలస, మక్కువ మండలాల్లోని పలువురు విఒఎలకు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తొలగించారన్నారు. అలాగే జియ్యమ్మ వలస మండలం జోగులడుమ్మ, శిఖబడి ఫీల్డ్ అసిస్టెం ట్లను రాజకీయంగా, మానసికంగా ఇబ్బందిపెట్టి సస్పెండ్ చేశారన్నారు. అలాగే పాచిపెంట, మక్కువ, కొమరాడ మండలాల్లోని కస్తూరిబా స్కూళ్లలో పనిచేస్తున్న డైలీవేజ్ వాచ్మెన్, కుక్, స్వీపర్లుగా పనిచేస్తున్న వాళ్లని అకారణంగా తొలగించారన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులపై కూడా వేధింపులు ప్రారంభిం చారన్నారు. కావున చిరుఉద్యోగులు, స్కీమ్ వర్కర్లపై ఈ విధంగా మానసిక, రాజకీయ వేధిం పులు, తొలగింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వీరి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్ష ులు రెడ్డి వేణు, పెద్దఎత్తున స్కీం వర్కర్లు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న స్కీమ్‌వర్కర్లు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

పార్వతీపురంరూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం కల్పించాలని ఎఎస్‌పి డాక్టర్ ఓ.దిలీప్ కిరణ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసులు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గవర్నర్ కార్యదర్శిని కలిసిన స్వచ్ఛంద సంస్థల నాయకులు

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

రాష్ట్ర స్వచ్ఛందసేవా సంస్థలకు, గవర్నర్ సెక్రటరీ పిలుపు మేరకు సోమవారం ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్యసభ్యులు రాజ్ భవన్‌లోని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సెక్రెటరీ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, అలాగే రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు ప్రోత్సహించేలా, కృషి చేసి, పర్యావరణ పరిరక్షణకు, సేంద్రియ వ్యవసాయం వైపు యువత పాటుపడాలని కోరారు. ఆయన్ను కలిసిన వారిలో రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య సెక్రెటరీ అధ్యక్షులు పివి రమణయ్య, సెక్రటరీ పి.ప్రకాష్, సలహాదారు మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



హరిజవహర్‌లాల్‌ను సన్మానిస్తున్న స్వచ్ఛంద సంస్థల నాయకులు

ఆదివాసీ ఉత్సవాలకు ఎమ్మెల్యే జగదీశ్వరికి ఆహ్వానం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ప్రతి ఏటా ఆగస్టు 9న స్థానిక వైటిసిలో నిర్వహించే ఆదివాసీ ఉత్సవాలకు హాజరుకావాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి ఆదివాసీ సంఘాల నాయకులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆదివాసీ ఉత్సవాల కరపత్రాలతో స్వాగతం పలికారు. గిరిజనుల సంస్కతి, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రపంచ ఆదివాసీ ఉత్సవాలు ఒక వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ మండంగి రమణ, సభ్యులు మండంగి భూషణ, కోలక అవినాష్, వెంపటాపు భారతి, ఇరిడి ఎంపిటిసి కద్రక మల్లేశ్వరరావు, డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, యుటిఎఫ్ నాయకులు పత్తిక శంకర్రావు , చలపతిరావు తదితరులు ఉన్నారు.



ఆదివాసీ ఉత్సవాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి

క్షేత్రస్థాయి అవగాహనతో మలేరియా నిర్మూలన

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

క్షేత్రస్థాయి అవగాహనతో మలేరియా నిర్మూలన సాధ్యమని అడిషనల్ డైరెక్టర్ (ఎన్‌విబిడిసి) కె.సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. జిల్లాలో సీజనల్ జ్వరాల పరిస్థితులను సమీక్షించేందుకు సోమవారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, ఉమ్మడి జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారులతో గిరిమిత్ర సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి మాట్లాడుతూ సీజనల్‌గా ప్రబలే ప్రతి జ్వరాన్ని సకాలంలో గుర్తించి, సత్వరమే నిర్ధారణ పరీక్షలు జరపాలని, ఏక్టివ్ సర్వలెన్స్ పెంచాలని అన్నారు. జ్వరాలకు కారణమైన దోమలు, లార్వా వృద్ధి చెందే ప్రదేశాలను తక్షణమే గుర్తించి ఏఎల్‌ఓ స్ప్రేయింగ్ జరపాలన్నారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ఓపిలో 15 శాతం ఫీవర్స్ నమోదు ఉండాలన్నారు. బాగా పనిచేసిన ల్యాబ్ టెక్నీషియన్లతో రిసోర్స్ గ్రూప్‌ను తయారు చేసి ప్రతి నెలా సమావేశంలో వారి ద్వారా పునఃశ్చరణ శిక్షణ ఇవ్వాలన్నారు. పిహెచ్‌సిల్లో మలేరియా నిర్ధారణకు మైక్రోస్కోప్ స్లైడ్ పద్ధతిని అవలంబించాలన్నారు. ఎక్కడైనా జ్వరంతో మరణాలు జరిగితే కచ్చితమైన ఆడిట్ జరిపి అందుకు గల కారణాలను విశ్లేషించి పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జ్వరాలు నమోదవుతున్న గ్రామాల్లో వైద్య శిబిరాలను తప్పని సరిగా నిర్వహించి నియంత్రణ అయ్యేంత వరకు కొనసాగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో మలేరియా, డెంగీ తదితర సీజనల్ వ్యాధులను గుర్తించి, నియంత్రించే విధానాలపై శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన చేపట్టాలన్నారు. అనంతరం ఆమె మండలంలో గంగాపురం పంచాయతీ పరిధిలో తొక్కుడువలసకు సందర్శించి జ్వరాలతో ఎవరైనా ఉన్నారా అని అక్కడ ప్రజలను అడిగి తెలుసుకొని మలేరియా నియంత్రణపై చేపడుతున్న పని తీరును గమనించారు. కార్యక్రమంలో జోనల్ ఏడి కెవిఎస్ ప్రసాదరావు, డిఎంఒ వై.మణి, డిఐఒ నారాయణరావు, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ జగన్మోహనరావు, ఎఎంఒలు రమణ, సూర్యనారాయణ, స్టేట్ కన్సల్టెంట్ శ్రీకాంత్, కన్సల్టెంట్స్ రామచంద్ర,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వాం భూ బాధితులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

గరుగుబిల్లి మండలం శివ్వాం దళితులకు, గ్రామంలోని భూస్వాములకు అనుమతించినట్లే వీరికి కూడా సర్వేనెంబర్ 20 బి30 మధ్యలో ఉన్న భూములలో సాగుకు అనుమతించాలని సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డిఆర్‌ఒ జి.కేశవ నాయుడును కలిసి వినతి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 102కు ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చి, భూమికి సంబంధంలేని సర్వే నెంబర్ 20 నుండి 30 వరకు హద్దులు వేసి దానికి కూడా ఇంజక్షన్ వర్తిస్తుందంటూ భూస్వాములు వాదన చేస్తున్నారని, అదే హద్దులు ఉన్న మిగతా భూమికి ఇంజక్షన్ ఆర్డర్ ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. ఈ హద్దుల మధ్యలో ఉన్న భూమిని ఇతరుల సాగు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కనుక ఆ తప్పుడు హద్దుల్లోనే ఉన్న సర్వే నంబర్ 20 -30 మధ్య ఉన్న డి- పట్టా భూమి సాగు చేసుకునేందుకు దళితులను కూడా అనుమతించి సమన్యాయం చేయాలని కోరారు.



డిఆర్‌ఒకు సమస్యను వివరిస్తున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి

శివ్వాం దళితుల భూ సమస్యను పరిష్కరించాలి

శివ్వాం దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని కొనసాగుతున్న రిలే దీక్షలో సోమవారం సీతానగరం మండల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మునాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.చిన్నారావు మద్దతు ప్రకటించారు. దళిత నాయకులు, పారా లీగల్ వాలంటీర్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సవరపు రామారావు వీరికి మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. శివ్వాం దళితులతో పాటు, జిల్లాలో గిరిజనులు, దళితులు, బిసిల భూ సమస్యల పరిష్కరించాని చేపట్టిన రిలేదీక్షలు ఈనెల 15 వరకు ప్రతిరోజు పాల్గొనే మండలాలు, ప్రతిరోజు ఐదుగురు దాటి పాల్గొంటారని వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన, వ్యతిరేక పోరాటసంఘాలు జిల్లా కమిటీ నిర్ణయించింది.



పిహెచ్‌సి అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

పిహెచ్‌సికి శంకుస్థాపన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పెదంకలాంలో కొత్తగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై 60 రోజులుగా ఇలాంటి ఎన్నో మంచి అభివృద్ధి పనులకు ముందు పడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి అదనపు భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు సకాలంలో ఇంటింటికి అందినట్లు ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు వేణుగోపాలరావు నాయుడు, గ్రామ సర్పంచ్ శ్రీనువాసరావు, వైద్యులు రాధాకాంత్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పిహెచ్‌సిలను తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆసుపత్రి మొత్తం పర్యటించి ఏఏ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. ఆసుపత్రికి వస్తున్న రోగులు, వారికి అందుతున్న సేవలు వైద్యులు, సిబ్బంది ఎంతమంది ఉన్నారు తదితర పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రిలో శానిటేషన్ పనిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యం రోగులు ఉండే ఆసుపత్రిలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ పరీక్ష పరిశీలన తదితర అంశాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో సేవలు పరిస్థితిపై రాజీలేదని ప్రభుత్వపరంగా అన్ని విధాలా ప్రోత్సాహం ఉంటుందని భరోసా ఇచ్చారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సెలవు ప్రకటించాలి

ఆదివాసీ హక్కుల పరిరక్షణ ఉత్సవ కమిటీ

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున సెలవు దినంగా ప్రకటించాలని మన్యం జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ప్రపంచంలో అన్ని పండుగలకు సెలవులు ప్రకటిస్తున్న ప్రభుత్వం గిరిజనుల పండుగకు మాత్రం సెలవు దినం ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. ఐక్యరాజ్య సమితి ఆదివాసీ పండుగ ప్రకటించినా సెలవు దినంగా మాత్రం ప్రకటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తరతరాల ఆదివాసీల సంస్కతి, సాంప్రదాయాలు పరిరక్షణకు ఆదివాసీ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గిరిజనులంతా ఒక చోటకు చేరి పండుగల ఆనందంగా గడిపే రోజు అది అన్నారు. కనుక ఆగస్టు 9న సెలవుగా ప్రకటించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ ఉత్సవ కమిటీ కన్వీనర్ మండంగి రమణ, సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, పాలక క్రాంతి కుమార్ కోరారు.



డ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు

ఆర్‌టిసి అద్దెబస్సు డ్రైవర్ల సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ఆర్‌టిసి అద్దెబస్సు డ్రైవర్ల సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికైంది. స్థానిక సుందరయ్య భవనంలో సోమవారం సంఘం సమావేశం యూనియన్ నాయకులు వీరాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడుతూ అద్దె బస్సు యజమానులు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. కావున మన సమస్యలను మనమే పరిష్కారానికి డ్రైవర్లంతా సిఐటియు ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రైవర్లందరికీ ఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని, కనీస వేతనం చెల్లించాలని, ఆర్టీసీ అధికారులు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు విడి ప్రసాదరావు గతంలో జరిగిన కృషి ఇబ్బందులను వివరించారు. యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా కె.వీరాచారి, కార్యదర్శిగా పి.దుర్గాప్రసాద్, కోశాధికారిగా ఎస్ఎం రావు, జాయింట్ సెక్రెటరీగా అడపా వెంకటరమణ, కమిటీ సభ్యులుగా కెటి కుమార్, కె.శంకర్రావు ఎన్నికయ్యారు. పాత కమిటీ సభ్యులు నాయకులు వీడి ప్రసాదు రావు వివి రమణ,సంఘ సభ్యులంతా పాల్గొన్నారు. నెలనెలా సమావేశమై సమస్యలపై చర్చించుకోవాలని నిర్ణయించడం జరిగింది.

డిజిపిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

జిల్లా ఎస్పీ ఎస్‌విమాధవ్ రెడ్డి సోమవారం డిజిపి సిహెచ్.ద్వారకా తిరుమల రావును మంగళగిరిలోని డిజిపి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అనంతరం డిజిపి అన్ని జిల్లాల ఎస్పీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల సమస్యలు, గంజాయి రవాణాపై తీసుకున్న చర్యలు వంద రోజుల కార్యాచరణ తదితర అంశాల మీద చర్చించినారు.



డిజిపికి పూలమొక్కను అందజేస్తున్న ఎస్‌పి

హిందీ భాషాభివృద్ధికి తోడ్పాటు అందించండి

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

రాష్ట్రంలో జాతీయ భాష హిందీ వికాసానికి తోడ్పాటు అందించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రతినిధి బృందం కోరింది. సోమవారం గాజువాకలోని టిడిపి కార్యాలయంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఉపాధ్యక్షులు మంచిపల్లి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు సి.ఎల్.నాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోనే శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. పార్థసారథి తదితరులు శ్రీనివాసరావును కలిసి హిందీ భాషాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం శ్రీనివాసరావును సత్కరించి అభినందనలు తెలిపారు.



పల్లా శ్రీనివాసరావును సన్మానిస్తున్న హిందీ ప్రచారసభ ప్రతినిధులు



మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

వెలగవాడలో గిరిజన సంఘం సమావేశం

పాలకొండ: మండలంలోని వెలగవాడ పంచాయతీ సిరికొండలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఎం.తిరుపతి రావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆగస్టు 1న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రకటించారని, అప్పటి నుంచి ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అత్యధిక మంది విద్య, వైద్య మౌలిక సదుపాయాలకు దూరంగా ఉన్నారన్నారు. ఆదివాసీలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు గంగయ్య అధ్యకత వహించగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి.దుర్గారావు, మజ్జయ్య, ఎస్.గంగయ్య, తదితరులు ఉన్నారు

హాస్టల్ సౌకర్యం కల్పించాలి

కొమరాడ : స్థానిక జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న గిరిజన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని, మెరుగైన విద్యతో పాటు వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. నిరుపయోగంగా ఉన్న భవనాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం పక్కన నిరుపయోగంగా ఉన్న ఉన్న సాంఘిక సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలను, బిసి బాలికల ఆశ్రమ పాఠశాలలను హాస్టళ్లుగా ఉపయోగించుకోవాలని సూచించారు. కాలేజీలో సుమారు 200మందికి పైగా గిరిజన విద్యార్థులు సుదీర్ఘ ప్రాంతాలు ఉండి రోజుకు 15 నుండి 20 కిలోమీటర్ల వరకు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఇబ్బంది పడుతూ కాలేజీకి వస్తున్నారన్నారు. కావున అధికారులు స్పందించి విద్యార్థులకు మెరుగైన విద్య పాటు మెరుగైన వైద్యం అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

గుమ్మలక్ష్మీపురం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు కనీస వసతులు కల్పించాలని కోరుతూ సర్పంచి బొత్తాడ గౌరీ శంకరరావు, ప్రయాణికులు సోమవారం కంట్రోలర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్ర బిందువుగా ఉన్న స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఒడిశా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వంటి దూరప్రాంతాలకు రోజుకు వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు తాగునీటి కోసం కనీసం కొళాయి సౌకర్యం లేదని, ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదని, వర్షం పడితే కాంప్లెక్స్ ఆవరణమంతా బురదతో నిండుతుందని, దీంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. జిల్లాలోని షాపుల నిర్వహణతో ఎక్కువ రాబడి వస్తున్న డిపో ఇదేనన్నారు. అటువంటి కాంప్లెక్స్‌లో సమస్యలను అధికారులు పూర్తిగా విస్మరించారన్నారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిషోర్ కుమార్, గ్రామ పెద్ద గుడ్ల హరిప్రసాద్ ఉన్నారు.

ఎంఆర్‌సికి ఉపాధ్యాయుడికి వితరణ

సీతానగరం: మండలంలోని లక్ష్మీపురంలో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న అంది పోలినాయుడు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయానికి మూడు సీలింగ్ ఫ్యాన్లు వితరణగా అందజేశారు. గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మాస్టారి కృషిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు జి.సూరిదేముడు, ఎంవి రమణ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, ఎస్‌టియు అధ్యక్షులు ఎ.మోహన్ రావు, ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.కూర్మినాయుడు, పిఆర్‌టియు నాయకులు కె.అప్పడు దొర, బి.రవికుమార్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని మాస్టారి సేవలను కొనియాడారు.

తహశీల్దార్‌గా రాములమ్మ బాధ్యతలు స్వీకరణ

సీతానగరం: స్థానిక తహశీల్దార్‌గా జె.రాములమ్మ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమస్యలను అర్థం చేసుకొని ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సహాయ సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. కార్యక్రమంలో హెచ్‌డి ఉమామహేశ్వరరావు, ఆర్ఐ ఎం.శ్రీనివాసరావు, విఆర్‌ఒలుఉన్నారు

తహశీల్దారుగా బాలమురళీకష్ణ

పాలకొండ: స్థానిక తహశీల్దారుగా బాలమురళీకష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాలూరులో పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరంగా ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో అందిస్తామని అన్నారు

నిబంధనలు ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి

బలిజిపేట: స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాలని మండల విద్యా శాఖాధికారి 1 సామల సింహాచలం అన్నారు. సోమవారం ఆయన బలిజిపేట, పెదపెంకిగి2 ఎంపిపి పాఠశాలలను సందర్శించారు. ముందుగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల ఓటర్ల జాబితాలను పరిశీలించారు. అభ్యంతరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఓటరు జాబితాలపై అభ్యంతరాలకు సోమవారంతో గడువు ముగిసిందన్నారు. ఈనెల 8 స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎంసి ఎన్నికలకు సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటికే అన్ని పాఠశాలల హెచ్‌ఎంలకు తెలియజేశామన్నారు.. కావున ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంఇఒ సూచించారు.

గ్రామ స్థాయిలో ఉద్యమానికి స్వీకారం

పాలకొండ: ఎస్సీల వర్గీకరణను వ్యతిరేకిస్తూ గ్రామ స్థాయిలో ఉద్యమానికి స్వీకారం చుడతామని దళిత సంఘం నాయకులు అన్నారు. సోమవారం కొండవీధిలో దళిత సంఘ నాయకులు సమావేశమయ్యారు. ఈ నెల 10న ఎస్సీ వర్గీకరణకి నిరసనగా ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. దళితులంతా ఈ ర్యాలీకి హాజరు కావాలని కోరారు. సమావేశంలో లిల్లీ పుష్పనాథం, బత్తిన మోహన్, రమేష్, ఉపేంద్ర, తదితరులు ఉన్నారు.

సమస్యలు విన్నారు... పరిష్కారానికి చొరవ

పార్వతీపురం టౌన్: స్థానిక ఎమ్మెల్యే విజయచంద్ర సతీమణి అనూష సోమవారం పట్టణంలోని కొత్తవలసలో గల పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించి మునిసిపల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. తమ సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి అడుగులు వేసిన ఎమ్మెల్యే సతీమణికి కొత్తవలసలో ఉన్న స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 8వ కౌన్సిలర్ కోరాడ నారాయణరావు, టిడిపి నాయకులు పత్తిగిల్లి సత్యనారాయణ, భూరి కృష్ణారావు, పండు, గౌరీ శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ తొలగించాలని వినతి

వీరఘట్టం: తమ గ్రామంలో ఊరు మధ్యలో సెల్ టవర్ నిర్మించారని, వీటిని తక్షణమే తొలగించాలని మండలంలోని చలివేంద్రికి చెందిన ఎం.జగదీష్, అప్పారావు, లోకేష్ తదితరులు సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని రెడ్డి వెంకటనాయుడు అనే వ్యక్తి ఊరు మధ్యలో ప్రభుత్వ స్థలంలో సెల్ టవర్ నిర్మించుకొనేందుకు సహకరించారన్నారు. ఊరు మధ్యలో టవర్ ఉండడం వల్ల పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పినా తమ మాటలు లెక్కచేయకుండా మీ దిక్కు ఉన్న చోట చెప్పుకొండని సమాధానవి ఎస్తున్నాడన్నారు. 50 మీటర్ల దూరంలో పాఠశాల, పది మీటర్ల దూరంలో అంగన్‌వాడీ కేంద్రం ఉందని, ఎటువంటి పంచాయతీ తీర్మానం లేకుండా ఇలాంటి పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు రాకుండా సెల్ టవర్ తొలగించాలని వినతిపత్రం డిమాండ్ చేశారు.

కేరళ బాధితులకు విరాళాలు సేకరణ

ప్రజాశక్తి - సీతంపేట

కేరళలోని వయినాడ్‌లో సంభవించిన వరదలకు బాధితుల సహాయార్థం ఎఐవైఎఫ్ నాయకులు సోమవారం సీతంపేట సంతలో నిధులు సేకరణ చేపట్టారు. బాధితులను ఆదుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షులు కోరంగి గోపీనాయుడు, బిడ్డిక భాస్కరరావు, గేదెల సంగమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పరిష్కార వేదికకు విశేష స్పందన

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఒ జి.కేశవనాయుడు, ఆర్‌డిఒ కె.హేమలత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ ప్రజలందించిన అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై అర్జీలు అందజేశారు. 148 అర్జీలు పరిష్కారం నిమిత్తం ప్రజలు అందజేశారు. స్వీకరించిన వినతుల్లో కొన్ని....

సీతానగరానికి చెందిన నాగవరపు వీరభద్రుడు గత ఆదివారం పాము కాటుతో మరణించారని, అతనికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కుమారుడు నాగవరపు రాజారావు దరఖాస్తు అందజేశారు. శ్రీకాకుళం వెళ్లే రోడ్డుకు ఆనుకుని ఉన్న మిత్ర రియల్ ఎస్టేట్ యాజమాన్యం బంటువానివలసలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, గ్రామం నుండి వచ్చే మురుగునీరు, వర్షం నీరు కూడా బయటకు వెళ్లకుండా మట్టి వేసి అడ్డుకుంటున్నారని, తోటపల్లి నిర్వాసితులకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని స్థలాలను అక్రమంగా అమ్ముకుంటున్నారని, నిర్వాసితులకు కేటాయించిన గ్రామదేవతల స్థలం కూడా కబ్జా చేశారని, తోటపల్లి రిజర్వాయర్ కోసం సర్వం కోల్పోయిన మాకు, మా గ్రామానికి జరుగుతున్న అన్యాయాన్ని, మిత్ర రియల్ ఎస్టేట్ యాజమాన్యం చేస్తున్న భూ కబ్జాతో పాటు అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి గ్రామస్తులకు తగున్యాయం చేయాలని బంటువానివలసకు చెందిన పి.సీతంనాయుడు, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. పాచిపెంట మండలం అల్లంపాడులో గిరిజనులు కొండపై జీవిస్తున్నామని, గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఇబ్బంది పడుతున్నామని, గ్రామానికి ఆనుకొని కందివలస, బోరబంద రెండు గ్రామాలు ఉన్నాయని, తమ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ ఏర్పాటు చేస్తే తమ పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని బి.సన్యాసి, గ్రామస్తులు, వినతిని పత్రం సమర్పించారు. పాచిపెంట మండలం మెలియాకంచూరు పంచాయతీలో గల కందివలస, కాకులుమామిడి, బోరబంద, ములగపాడు గ్రామాలకు మంచినీటి సౌకర్యం లేక నిత్యం గెడ్డ నీరు తాగుతున్నామని, ఆ నీరు తాగడంతో మలేరియా, డయేరియా, విషజ్వరాలు వస్తున్నాయని, కావున తమ గ్రామాలకు బోరు, వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ రామయ్య, గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు. అలాగే సరైన రహదారుల్లేక ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారని, వర్షాలు పడితే ఎక్కడపడితే అక్కడ నీరు నిల్వ ఉండిపోతుందని, దీనివల్ల దోమలు ఎక్కువగా వస్తున్నాయని, కేరంగి జంక్షన్ నుంచి దొర్లబండి వరకు, కొండమోసూరు నుండి అల్లంపాడు వరకు రోడ్డు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ వినతి పత్రం సమర్పించారు. ఇదే మండలం గంగన్నదొరవలసకు చెందిన జి.సీతమ్మ గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్నానని వైద్యం నిమిత్తం ఎన్.టి.ఆర్ హెల్త్ కార్డు ను ఇప్పించాలని కోరారు. కేరంగి గ్రామపంచాయతీలో కప్పరాయి, కొండమోసూరు, కేరంగి గ్రామాలకు ఆశా వర్కర్లు లేరని, గర్భిణులను చూసుకోవడానికి ఎవరూ లేరని, గ్రామానికి ఎఎన్ఎంలు ఎప్పుడో వస్తారని కావున ఆశా వర్కర్లను నియమించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఆ గ్రామ సర్పంచ్ సోముల లచ్చయ్య అర్జీ అందజేశారు. బలిజిపేట మండలం మురగడాం గ్రామానికి చెందిన ఆర్. విజయ విఒఎగా పనిచేస్తున్నానని, ఎటువంటి కారణం లేకుండా రాజకీయ ఒత్తిడితో


పార్వతీపురం: వినతులు స్వీకరిస్తున్న డిఆర్‌ఒ కేశవనాయుడు

తనను తొలగించారని, దర్యాప్తు జరిపించి ఉద్యోగం తిరిగి ఇప్పించాలని దరఖాస్తు సమర్పించారు. భామిని గ్రామానికి చెందిన ఎస్.బాబురావు తన కుమారుడి ఆధార్ కార్డ్ నెంబర్ మీద బయోమెట్రిక్ పడడం లేదని, దీనివల్ల ప్రభుత్వ పథకాలకు ఇబ్బందిగా ఉందని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. పార్వతీపురం మండలం బాలగుడబకు వారణాసి రామారావు వినికిడి మిషన్ ఇప్పించాలని, జమదాలకు చెందిన భూపతి ఈశ్వరరావు తన డి-పట్టా భూమిని పెంటసూరి, బోసిక ఉగాది ఆక్రమించారని వారితో విఆర్‌ఒ, సర్వేయర్ కుమ్మక్కై భూమిని వారి పేరున రాయాలని బెదిరిస్తున్నారని, తన భూమిని తన పేరున పాస్‌పుస్తకం ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు. అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వేదికకు 86 వినతులు

సీతంపేట : స్థానిక ఐటిడిఎలో నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 86 వినతులు వచ్చాయి. ఈ పరిష్కార వేదిక ఎపిఒ గణేష్ డిడి అన్నదొర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పలువురు పలు సమస్యలపై అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో డ్రైవర్ వెల్ఫేర్ ఇఇ సింహాచలం, డిఇ గోపాలకృష్ణ, సిడిపిఒ రంగలక్ష్మి, ఎపిడి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు విశిష్టతపై అవగాహన

ప్రజాశక్తి - కొమరాడ

పుట్టిన పసిపిల్లలకు తల్లిపాలుతోనే ఆరోగ్యం సాధ్యమని కొమరాడ పిహెచ్‌సి వైద్యాధికారి శిరీష అన్నారు. మండలంలోని గుణానపురం, కల్లికోట పంచాయతీ పరిధిలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వినియోగంపై వివరించారు. అనంతరం వైద్యాధికారి శిరీష మాట్లాడుతూ పుట్టిన ప్రతి పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టిస్తేనే వారు పూర్తిగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిపాలల్లో అనేక వ్యాధి నిరోధక శక్తిని కలిగిన పదార్థాలు ఉంటాయని, కావున ప్రతి తల్లి తమ పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పౌష్టిహారంతో ఆరోగ్యం సాధ్యమని


కొమరాడ: ర్యాలీ చేస్తున్న సిబ్బంది

అన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న బాలామృతం తదితర పథకాలతో గర్భిణీలకు రక్తహీనత లేకుండా ఉంటుందన్నారు. తల్లిపాలల్లో ఉన్న పోషక విలువలను గురించి తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికా హారాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శారదాంబ, సెక్టార్ యూనియన్ నాయకులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాలూరు రూరల్ : మండలంలోని తోణాం ఐసిడిఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఘనం గా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు ఆరిక నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతి తల్లి గర్భంతో ఉన్నప్పుడు తనిఖీలు చేసుకొని పౌష్టిక ఆహారం తీసుకొంటే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు పాలను ఇవ్వాలని అప్పుడే ఆ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తం

సీతంపేట : మండలంలో మలేరియా, డెంగీ వైరల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉన్నామని ఎంపిడిఒ కె.గీతాంజలి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీలోని జయపురం, పెద్దపల్లంకివలస, ధోనుబాయి పరిసర ప్రాంతాల్లో మలేరియా కేసులు ఉన్నాయని అన్నారు. అయితే 64 హైరిస్క్ గిరిజన గ్రామాల్లో ఐఆర్ఎస్ రెండో విడత పిచికారీ చేయించామన్నారు. ఈ ఏడాది 89 మలేరియా, 5 డెంగీ కేసులు నమోదు చేశారన్నారు. ఇప్పటికే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, స్ప్రేయింగ్ చేస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు జ్వరాలపై ఆరా తీసి సమాచారం తీసుకొని రోగులకు హాస్పిటల్లో వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన

ప్రజాశక్తి - కురుపాం

మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, న్యాయమూర్తి జె.సౌమ్య జోస్పిన్ ఆధ్వర్యంలో సోమవారం కురుపాం, శివన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలకు భారీ స్పందన లభించింది. ఈ శిబిరాలకు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్ర గైనకాలజిస్ట్ డాక్టర్ శోభారాణి, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ సునీల్, డాక్టర్ చీకటి శంకరరావు, దంత వైద్య నిపుణులు డాక్టర్ సుక్రిత, డాక్టర్ తనూజ, ఆప్తాలమిక్ రమేష్ పాల్గొనగా, 132 మందికి వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి వైద్యులు మందులు పంపిణీ



కురుపాం: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చేశారు. వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువ వస్తున్నందున ప్రతి ఒక్కరూ దోమ తెరలువాడి వేడినీరు తాగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శంకరరావు, న్యాయవాది బరాటం చంద్రమౌళి, ఎంపిడిఒ ఎస్.అప్పారావు లీగల్ సెల్ కమిటీ మెంబర్ జి.వెంకటరావు, కోర్టు గుమస్తా శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది రోగులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూర్మరాజు పేటలో వైద్య శిబిరం

సాలూరురూరల్: మండలంలోని కూర్మరాజుపేట, మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారితో వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు లేకుండా చూసుకోవాలని, ఏ మాత్రం ఆరోగ్యం బాగులేదనిపించినా వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించి తగు చికిత్స చేసుకోవాలని కోరారు. ఈ వైద్యశిబిరానికి సుమారు వంద మంది వరకు వచ్చాం˘న్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ ఆముదాల నళిని, మండల టిడిపి అధ్యక్షులు పరమేశ్‌తో కలిసి ఆరోగ్య ఉప కేంద్రానికి స్థల పరిశీలన చేశారు.

చలి వేంద్రిలో వైద్య శిబిరం

వీరఘట్టం: మండలంలోని చలివేంద్రిలో సోమవారం స్థానిక వైద్యాధికారి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి జ్వర పీడితులతో వివిధ రకాలైన రోగులకు వైద్య తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్


సీతంపేట: మాట్లాడుతున్న సన్యాసినాయుడు

ఓ శాంతి కుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది, పాల్గొన్నారు.

కడగండిలో వైద్య శిబిరం

సీతంపేట: మండలంలోని కడగండిలో సోమవారం వైద్య శిబిరాన్ని శ్రీకాకుళం జిల్లా సర్వీస్ అథారిటీ సెక్రటరీ ఎస్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పాలకొండ మండల లీగల్ సర్వీస్ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి విజయ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. అనంతరం ఓంద్రుజోల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ వసతి సదుపాయాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుసిమి వైద్యాధికారి బి.రవీంద్ర పాల్గొన్నారు

అపారిశుధ్యం లేకుండా చూడండి

ప్రజాశక్తి - మక్కువ

మండల కేంద్రం మక్కువ బజారుకు ఇరువైపులా కాలువల్లో పేరుకుపోయి, ప్రధాన రహదారిపై మురుగునీరు నిల్వలను తొలగించి వెంటనే శుభ్రం చేయాలని ఎంపిడిఒ దేవకుమార్‌ను మండల టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం అరకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పి.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపిడిఒను కలిసి సమస్యలను వివరించారు. మక్కువలో గొడగల వీధిలో చెత్త పేరుకుపోయిందని, అలాగే చాలా వరకు వీధుల్లో పూడిక పేరుకుపోయిందని వివరించారు. బజారులోని సంతేశ్వరరావు దుకాణం వద్ద కాలువలో నీరు వెళ్లకపోవడంతో రహదారిపైన ప్రవహిస్తుందని, దీన్ని వెంటనే నిర్మూలించాలని కోరారు. అలాగే సచివాలయ సిబ్బందితో మాట్లాడి తాము సూచించే సమస్యలు పరిష్కారమయ్యేలా పనులు జరిగేలా చొరవ చూపాలన్నారు. దీనిపై ఎంపిడిఒ స్పందిస్తూ ప్రభుత్వ పథకాలు ఏమి వచ్చిన దిగువ స్థాయి అధికారులు స్పందించకుంటే నేరుగా తమ వద్దకు రావచ్చని వారికి సూచించారు. అలాగే మక్కువ పంచాయితీ ప్రత్యేక అధికారికి స్థానిక సమస్యలపై వినతి అందించాలని అన్నారు. సంబంధిత పనులు జరగని పక్షంలో తగు చర్యలు తీసుకుంటామని వారికి వివరించారు. కార్యక్రమంలో దాసరి కేశవరావు, సిహెచ్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఇంటి వద్దే కషాయాల తయారీ

ప్రజాశక్తి - పాచిపెంట

అన్ని రకాల పంటలను నమిలి, కొరికితినే, రసం పీల్చే అన్ని రకాల పురుగుల నివారణకు ఉపయోగపడే దశ పత్ర కషాయం, అగ్ని అస్త్రంలను ఇంటి వద్దనే అతి సులువుగా అతి తక్కువ ఖర్చుతో రైతులు తయారు చేసుకో వచ్చని మండల వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని అమ్మవలసలో ప్రకృతి సేద్యం ఎల్ టు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి సేద్య కషాయాలను రైతులకు తయారు చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరానికి కేవలం 80 రూపాయల్లోపు ఖర్చుతో చీడపీడలను నివారించుకోవచ్చున్నారు. రసా యన పురుగుమందులను తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే వాడుకోవాలని సూచించారు. దశ పత్ర కషాయం, అగ్ని అస్త్రం అన్ని రకాల పంటల్లో అన్ని రకాల పురుగులను నివారిస్తుందని, ఆసక్తి గల రైతులకు తయారు చేసి చూపించడమే కాకుండా అతి తక్కువ ఖర్చుతో రైతులకు సరఫరా చేస్తామన్నారు. కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలను


కషాయాల తయారీని పరిశీలిస్తున్న ఎఒ తిరుపతిరావు

సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవ సాయ సహాయకులు మోహనకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

బాగా చదువుకుంటే ఉన్నతమైన జీవితం :ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సీతానగరం

ప్రతి ఒక్కరూ బాగా చదువుకుంటే వారి జీవితం ఉన్నతంగా మలుపు తిరిగేందుకు అవకాశం ఉందని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆయన నోట్ పుస్తకాలు, బ్యాగులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని, మంచి ఉద్యోగం సంపాదించి వారి కుటుంబం మొత్తం ఆర్థికంగా నిలదొక్కునేందుకు అవకాశం ఉంటుందన్నారు. టిడిపి హయాంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, బ్యాగులు అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా


పుస్తకాలను పంపిణీ చేస్తునన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీతానగరం జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్, ఎంఇఒలు, తహశీల్దార్, అధ్యాపకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణంలో సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ వార్డు పర్యటనలో భాగంగా బంధంవారి వీధి, విజయరామరాజు కాలనీ, మెయిన్ రోడ్డులో జరుగుతున్న పూడిక తీత పనులను, స్పెషల్ శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. అనంతరం బెలగాంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద కుళాయిలకు సరఫరా అవుతున్న నీటిని పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో 1,2,3,4,13,14 వార్డుల ప్రాంతాల్లో జరుగుతున్న గ్యాంగ్ వర్కు పనుల్లో భాగంగా కాలువల పూడికలు, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ మొదలగు


పూడిక తీతలను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ మురళి, శానిటేషన్ సెక్రెటరీలు వెంకట్రావు, అచ్యుత్ , మేస్త్రి సాయి,తదితరులు పాల్గొన్నారు.

శిథిలావ్యవస్థలో ఆర్ అండ్ బి కార్యాలయం

భయాంతో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - కురుపాం

నియోజకవర్గ కేంద్రంలో గల ఆర్ అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయం పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరుకుంది. ఈ డివిజన్ కార్యాలయంలో డిఇతో పాటు నలుగురు ఎఇలు పనిచేస్తున్నారు. అయితే ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండరు. కేవలం వాచ్మెమెన్, గ్యాంగ్ మాన్ మాత్రమే ఉంటారని, అధికారులు అందుబాటులో ఉండరని పనులు నిమిత్తం వచ్చిన తాము వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరోపక్క ఈ కార్యాలయం నిర్మించి 70 ఏళుల కావస్తున్నాయి. దీంతో


శిథిలావస్థకు చేరిన ఆర్అండ్‌బి కార్యాలయం

శిథిలావస్థకు చేరుకుంది. భవనం గోడలు పెచ్చులు ఊడి రేకులు పాడై వర్షం వస్తే నీరు కారిపోతుంది. ఇంత జరుగుతున్నా కనీసం అధికారుల మరమ్మతులు కూడా చేపట్టలేదు. అలాగే కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి ఉండడంతో విషసర్పాలు తిరుగుతున్నాయి. దీంతో విధులు నిర్వహిస్తున్న వాచ్మెమెన్, గ్యాంగ్ మెన్ బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు గాని, నూతన భవనం గాని నిర్మించి సబ్ డివిజన్ కార్యాలయం పరిధిలో గల ఉద్యోగులంతా అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్‌సి వర్గీకరణపై హర్షం

ప్రజాశక్తి -బలిజిపేట

ఎస్సీ వర్గీకరణపై మండలంలోని పెదపెంకి దళితవాడకు చెందిన నాయకులు, గ్రామ సర్పంచ్ నగరి పాపారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ పోరాటానికి కృషి చేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీలను ఎబిసిడి లుగా విభజించడం, దానికి అనుగుణంగా తీర్పు రావడం అభినందనీయమన్నారు. ఈ విష యంపై పోరాటం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.